నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జనగామ

శుక్రవారం 24 నవంబర్ 2023 | FRIDAY, NOVEMBER 24, 2023 | JANAGAON | పేజీలు : 8 PAGES





భూపాలపల్లిలో సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గండ్ర, ఎమ్మెల్సీ సారయ్య

## ములుగు, భూపాలపల్లికి

నేడు రెండు నియోజకవర్గాల్లో ప్రజా ఆశీర్వాద సభలు

# జననేత

- సభా స్థలాలను పరిశీలించిన ఎమ్మెల్యే గండ్ర, ఎమ్మెల్సీ పోచంపల్లి
- భద్రత కట్టుదిట్టం చేసిన చేసిన పోలీసులు
- పకడ్బందీగా పార్కింగ్ స్థలాలు
- లక్షలాదిగా తరలిరానున్న ప్రజలు, అభిమానులు, బీఆర్ఎస్ శ్రేణులు
- గులాబీమయమైన రెండు నియోజకవర్గాలు

8

బీఆర్ఎస్ అధినేత.. సీఎం కేసీఆర్ నేడు ములుగు, భూపాలపల్లి నియోజకవర్గాల ప్రజా ఆశీర్వాద సభలకు హాజరుకానున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు ములుగులోని తంగేడు మైదానంలో అభ్యర్థి బడే నాగజ్యోతి ఆధ్వర్యంలో, సాయంత్రం 4 గంటలకు బీఆర్ఎస్ జయశంకర్ జిల్లా కార్యాలయం వెనుక అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే సభల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొననున్నారు. ఆయాచోట్ల హెలీప్యాడ్, సభావేదికల ఏర్పాట్లను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గండ్ర జ్యోతి, కాకులమర్రి లక్ష్మీనర్సింహారావుతో కలిసి ఎమ్మెల్యే గండ్ర, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, బస్వరాజు సారయ్య, ములుగు, భూపాలపల్లి ఎస్పీలు గౌష్‌ఆలం, కిరణ్‌ప్రభాకర్ ఖారె గురువారం పరిశీలించారు. ప్రతి మండలం నుంచి సుమారు 10 వేలకు తగ్గకుండా జన సమీకరణ చేస్తున్నారు. రెండు నియోజకవర్గాల్లో రెండు లక్షల మంది హాజరుకానున్న నేపథ్యంలో ఎక్కడా ఇబ్బందులు రాకుండా కట్టుదిట్టమైన భద్రతతో పాటు వసతులు కల్పించారు. కేసీఆర్ రాక నేపథ్యంలో ఫ్లెక్సీలు, బీఆర్ఎస్ తోరణాలతో జిల్లా కేంద్రాలు గులాబీమయమయ్యాయి.

*- ములుగు/ జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 23 (నమస్తే తెలంగాణ)*

*'కాంగ్రెస్ పాలనలో అరిగోస పడ్డం.. కరెంటు ఉండక, నీళ్లు పారక పొలాలు ఎండి పడ్డినం.. ఆరుగాలం కష్టం చేతికి రాక గుడ్లళ్ల నీళ్లు గుడ్లల్లనే కుక్కుకున్నం. ఆ రోజులు తలుసుకుంటెనే భయమైతాంది.. అవి పీడదినాలు. మళ్ల ఆ రోజులు రావద్దని కోరుకుంటున్నం. బీఆర్ఎస్ పాలనలోనే ఎవుసం మంచిగైంది. రైతులకు ఏంకావాల్నో తెలిసిన కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండుడు మా అదృష్టం.. ఆగంజేసే కాంగ్రెస్ వద్దు.. అండగ ఉన్న బీఆర్ఎస్‌కే మా మద్దతు' అని రైతులు, ప్రజలు ముక్తకంఠంతో చెబుతున్నారు. మూడు గంటల కరెంటు వ్యవసాయానికి ఏ మూలకూ సరిపోదని, 24 గంటల కరెంటు ఉంటేనే పటైముకు నీళ్లు పెట్టాలన్నా వీలుగా ఉంటుందని స్పష్టం చేస్తున్నారు. ఇక ధరణిని లేకుండజేస్తామని అంటున్న కాంగ్రెస్‌ను ఎవరూ నమ్మరని, దళారుల రాజ్యం వస్తే చీకటి రోజులేనని ఘంటాపథంగా చెబుతున్నారు.*

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, నవంబర్ 23

- మూడు గంటల కరెంటు ఏ మూలకు సరిపోదు
- ధరణి వద్దంటున్న ఆ పార్టీని ఏవరూ నమ్మరు
- దళారుల రాజ్యం రానేవద్దు
- మునుపటి రోజులు చీకటి రోజులే
- స్పష్టం చేస్తున్న రైతులు, ప్రజలు
- అండగా ఉన్న బీఆర్ఎస్‌కే ఈ ఎన్నికల్లో తమ మద్దతంటూ జేజేలు



# కాంగ్రెస్‌తో ఆగమే..

ఆ పార్టీ వద్దు.. ఆ కష్టాలు వద్దు

- మధ్య పేజీలో

## రేవుకచ్చిన ఎవుసాన్ని ఖరాబు చేయద్దు

## ధరణి రద్దు చేస్తే దరిద్రం చుట్టుకున్నట్లే..

జనగామ రూరల్, నవంబర్ 23 : రైతులకు భూసమస్యలు తలెత్తకుండా ఉండేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చింది. కాంగ్రెస్ వస్తే దీనిని రద్దు చేస్తామనడం దర్మార్గపు చర్య. రైతుల భూములకు సీఎం కేసీఆర్ ధరణి పేరుతో రక్షణ కవచాన్ని తెచ్చారు. ఒకవేళ కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతులు ఆరిగోస పడాల్సి వస్తుంది. ధరణి రద్దు చేస్తే దరిద్రం చుట్టుకున్నట్లే. గ్రామాల్లో ధరణి రాక ముందు భూసమస్యలు ఎక్కువ ఉండేవి. ఒకరి భూమి మరొకరి పేరున ఉండేది. తరుచూ గొడవలు జరుగుతూనే ఉండేవి. ప్రస్తుతం ధరణి పోర్టల్‌తో భూసమస్యలకు చెక్ పడింది. 'ధరణి'ని కొనసాగించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా ఉందాం.

–దుబ్బాక ప్రసాద్, రైతు, శామీర్‌పేట, జనగామ మండలం



## 'కొమ్మూరి'కి మతి భ్రమించింది..



కొడవటూరులో పల్లా నుదుట బొట్టు పెడుతున్న మహిళ

- జనగామ నియోజకవర్గ ప్రజలు చైతన్యవంతులు
- నీ అక్రమాలను అడ్డుకుని గుణపాఠం చెబుతరు
- దమ్ముంటే ప్రజలకు సేవచేయడంలో పోటీపడు..
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి హితవు

6

## గ్రామాల అభివృద్ధే నా ఎజెండా..

- ప్రజలు ఆశీర్వదిస్తే నియోజకవర్గానికి సేవలందిస్తా
- అవినీతి కాంగ్రెస్, మతోన్మాద బీజేపీకి గుణపాఠం చెప్పాలి
- బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి

8

## అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- బీఆర్ఎస్ పాలనలో ఇంటింటికీ సంక్షేమ ఫలాలు
- సీఎం కేసీఆర్ సహకారంతో గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు
- పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

8

నీర్మాలలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి

